MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 85 | మంగళవారం 23 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ఉద్యోగులపై వరాల జల్లు

**భారీ పెట్టుబడులకు ఆమోదం... ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు**

**ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్**

**అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం**

**కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు**

**మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు**

అంకుశం ప్రత్యేక ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, - మిగతా2లో



## సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్

### -- 2017 నుంచి ఉన్న సమస్యకు పరిష్కారం

**(అంకుశం, అమరావతి, జూన్ 23):**
కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యను ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. వెటరన్, ఫ్యామిలీ సీపీఎస్ కంట్రిబ్యూషన్‌పై స్పష్టత ఇచ్చింది. ఉద్యోగుల గ్రాట్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. ఓఎం నంబర్ 57 అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై సచివాలయ సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపింది.




## రేపు 13 జిల్లాల్లో వర్షాలు..



**(అంకుశం, అమరావతి, జూన్ 23):**
రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో బుధవారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆకాశం మేఘావతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు,శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది.

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం: నారా లోకేశ్

వడ్డెర సామాజికవర్గానికి క్వారీల్లో 33 శాతం వాటా కేటాయించాలని యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెరలకు 33 శాతం వాటా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఆ సమయంలో వడ్డెర సోదరులు తమ కులవృత్తిని కొనసాగించడానికి క్వారీలు కేటాయించాలని నన్ను కోరారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో జారీ చేశాం" అని తెలిపారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కులవృత్తికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు వారు మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం

### ఇద్దరి మృతి ఘటనపై సీఎం చంద్రబాబు విచారం

### బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం

**(అంకుశం, అనకాపల్లి/అమరావతి, జూన్ 23):**
అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం తన సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరుపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చాయాని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.



అంకుశం
సాయంకాలం దినపత్రిక
మంగళవారం 23 జూన్ 2026

# ఉద్యోగులపై వరాల జల్లు..

-మొదటిపేజీ తరువాయి

పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**భారీగా పారిశ్రామిక పెట్టుబడులు**

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:

ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి): రూ.3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి.

కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి): రూ.2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్.

ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి): రూ.2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి.

రాఖీమాచీజు ఇండియా (కాకినాడ): రూ.1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి.

ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి): రూ.1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి.

ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం): రూ.1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్.

వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతికి జవసత్వాలు**

ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది.

అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం.

ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం.

రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు.

పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు.

ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ.130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

**ఉద్యోగులకు శుభవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) వర్తింపజేయాలని నిర్ణయించింది.

షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

**పోర్టులు, పర్యాటకం, ఇతర నిర్ణయాలు**

పోర్టుల అభివృద్ధి: కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలకు అనుగుణంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కి.మీ. నుంచి 15 కి.మీ.కు, రామయ్యపట్నం పోర్టు పరిధిని 51 కి.మీ. నుంచి 15 కి.మీ.కు కుదిస్తూ నోటిఫికేషన్ల జారీకి ఆమోదం. రామయ్యపట్నం పోర్టును డీబీఎఫ్ఓటీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ఆపరేటర్ నియామకానికి ఆర్ఎఫ్‌పీ జారీకి అనుమతి.

పర్యాటకం: గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'హోమ్ స్టే', 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' ఏర్పాటును సులభతరం చేస్తూ పర్యాటక పాలసీకి సవరణలు. తిరుపతి మినహా రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బార్లు, రిటైల్ మద్యం దుకాణాల ఏర్పాటుకు నూతన విధానానికి ఆమోదం.

రవాణా శాఖ: ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న టూరిస్ట్ బస్సులను రాష్ట్రంలోకి ఆకర్షించేందుకు, ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాల త్రైమాసిక పన్నును ప్రతి సీటుకు రూ.4,000 నుంచి రూ.2,500కు తగ్గింపు.

ఆరోగ్యశ్రీ: నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు "బిల్ డిస్కౌంటింగ్ సిస్టమ్"కు ఆమోదం. దీనివల్ల ఆసుపత్రులు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకుల నుంచి తక్షణమే నిధులు పొందవచ్చు.

పరిపాలన: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం సహా 28 జిల్లాల కలెక్టరేట్లలో పాలనను బలోపేతం చేసేందుకు అదనపు పోస్టుల క్రమబద్ధీకరణకు ఆమోదం.

పునరుత్పాదక ఇంధనం: కడప జిల్లాలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీఎస్పీసీఎల్‌కు భూమి కేటాయింపు. యాగంటి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1500 మెగావాట్లకు పెంచేందుకు ఆమోదం. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి పేదవాడికి ఇంటి కొరకు మరో ఇండ్ల పోరాటానికి

# వామపక్షాలు సంసిద్ధం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ఇళ్లు, ఇంటి స్థలం సాధించడమే లక్ష్యంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమం తరహాలో మరో పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. ఇందులో భాగంగా గుండ్ల సింగారం, గోపాల్ పూర్ తొలగించిన గుడిసెల స్థానాలలో పేదలకు ఇళ్ల కట్టించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఐ(ఎం) ఇతర వాపపక్ష పార్టీల ఆధ్వర్యంలో 10 వేల మందితో ఈ నెల 27న హనుమకొండలో భారీ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని గుండ్ల సింగారంలో పేదలు నిలువ నీడ కోసం వేసుకున్న గుడిసెలను అధికారులు బందిపోటు దొంగలల చోరబడి రాత్రి రాత్రికి వాటిని తొలగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్సుహంతో అధికారులు ఎక్కడెక్కడ గుడిసెలు తొలగించారో అక్కడ తిరిగి గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేకపోతే ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సహాయ కార్యదర్శులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహ, కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, వరంగల్ జిల్లా సెక్రటరీ బాషామియా, హనుమకొండ జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.గోవర్ధన్, ఎంసిపిఐ నాయకులు సుధాకర్, ఎస్ నాయకులు భరత్ పాల్గొన్నారు. పేదలకు ఇళ్లను సాధించడమే లక్షంగా సమరశీల పోరాటాలు : కూనంనేని సాంబశివరావు సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు దక్కేలా కమ్యూనిస్టు పార్టీలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని వామపక్ష పార్టీలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాయని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన దశల వారి ఉద్యమ కార్యాచరణను ఆయన వెల్లడించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల కోసం జూలై 1న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్దఎత్తున ముట్టడి, నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను సేకరించి జూలై 6న హైదరాబాద్ (ఇందిరాపార్క్) వేలాది మందితో ధర్నా నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పేదల నుంచి సేకరించిన దరఖాస్తులను నేరుగా సమర్పిస్తామన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి స్పందన మేరకు తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని వారు చెప్పారు. ఈ 'మహత్తర గుడిసెల పోరాటానికి' ఏ పేరు పెట్టాలనేది జూలై 2న సమావేశమై నిర్ణయించనున్నట్లు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. అధికారులు, పోలీసులు దొంగల మాదిరిగా అర్ధరాత్రి ఇళ్ళను కూల్చడం దుర్మార్గం హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో గత 4 ఏళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే అధికారులు, పోలీసులు దొంగల




మాదిరిగా అర్ధరాత్రి సమయంలో గ్రామంపై పడి ఎలాంటి విచక్షణ లేకుండా పేదల ఇళ్ళను కూల్చివేయడం దుర్మార్గమని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లలు అని కూడా చూడకుండా బలవంతంగా లాగిపడేసి అడ్డంవచ్చిన యువకులు, వృద్ధుల కాళ్ళు చేతులు మడిచి మరీ బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి, సుమారు 300 నుండి 400 మందిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకప్పుడు అక్కడ ఉన్న 'కోమల కుంట' అనే చెరువును ప్రభుత్వం పూడ్చి, ఎస్ కాల్వను తవ్వేందుకు సిద్ధమైందని, ఇదే క్రమంలో ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డి సర్వే నంబర్ 174, 175 కింద ఉన్న 56 ఎకరాల భూమిలో దాదాపు 1400 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా మరో 40 మందికి ఇక్కడే పట్టాలు ఇవ్వగా ప్రస్తుతం బాధితులు కేవలం 8 ఎకరాల పరిధిలోనే గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. ఇక్కడ, కాల్వ ద్వారా నీరు వచ్చే పరిస్థితి లేకపోయినా అధికారులు అత్సుహంతో గుడిసెలు కూల్చివేశారని, ఇప్పటికే ఈ సర్వే నంబర్లలోని వందలాది ఎకరాలు ఇతరుల ఆధీనంలో ఉన్నాయని, వాటిని ఎందుకు కూల్చివేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ కూల్చివేతలకు సంబంధించి స్థానిక ఎంఎల్ ఏ వివరణ కోరగా తనకు తెలియదని తప్పించుకున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, సలహాదారు నరేందర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇదే తరహాలో రెండు రోజుల కింద గోపాల్ ప్రాంతంలో సిపిఐ(ఎం) నాయకత్వంలో పేదలు వేసుకున్న గుడిసెలను కూడా ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేకుండా కూల్చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేశారన్నారు. గతంలో వెలుగుమట్లలోనూ ఇలాగే జరిగిందని, కూల్చేసిన చోటే మళ్ళీ ఇళ్ళు కట్టించి ఇస్తామని ప్రభుత్వం చెప్పడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. గోపాల్ గుండ్ల సింగారం బాధితులకు వెలుగుమట్ల తరహాలోనే ప్రత్యామ్నాయ ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మహానగరంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో లక్షలాది మంది పేదలు 25, 30, 50 గజాల లోపు చిన్న చిన్న గుడిసెల్లో, మురికివాడల్లో నివసిస్తున్నారని వివరించారు. వీరంతా భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు, మిగులు భూముల్లో దశాబ్దాలుగా ఉంటున్నారని వీరందరికి పట్టాలను ఇవ్వాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. పేదలపై అక్రమ కేసులు అన్యాయం : అబ్బాస్ అబ్బాస్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం, గోపాల్ వెలుగుమట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పేదలు వేసుకున్న దాదాపు 2 వేల గుడిసెలను ప్రభుత్వం అమానుషంగా కూల్చివేయడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. పేదలపై అక్రమంగా కేసులు బనాయించి 40 నుండి 50 రోజుల పాటు జైళ్లలో పెట్టడం అత్యంత దారుణమన్నారు. 2007లో జరిగిన భూపోరాటంలో ముదిగొండ కాల్పుల్లో ఏడుగురు పేదలు ప్రాణాలు కోల్పోయారని, ఆతర్వాతే అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని' ప్రారంభించారని గుర్తు చేశారు. నాడు ఆ పథకం కింద పట్టాలు పొందిన వారి ఇళ్లను కూడా నేడు ప్రభుత్వం కూల్చివేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలపై బుల్డోజర్లు ఎక్కించకండి: గోవర్ధన్ప్రభుత్వం పేద ప్రజలపై యుద్ధం చేయవద్దని, వారిపై బుల్డోజర్లు ఎక్కించి ఉసురు పోసుకోవద్దని కె.గోవర్ధన్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 'గుడిసె రహిత' లేదా ఇల్లు లేని కుటుంబం అంటూ ఏదీ లేకుండా, ప్రతి కుటుంబానికి నిలువ నీడ ఉండేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగల్లాగా, బందిపోట్లలాగా తెల్లవారు జామున వెళ్లి ఇళ్లను కూల్చడం సరైన పద్ధతి కాదన్నారు. కమ్యూనిస్టులుగా తాము ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడంలేదన్నారు. కేవలం పేదలు తల దాచుకునేందుకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కబ్జాల చిట్టా ఇస్తాం.. చర్యలు తీసుకోండి: సుధాకర్నిలువ నీడ లేని పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీలేనని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయో, ఎక్కడెక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను అక్రమించుకున్నారో ఆ వివరాలన్నీ తాము ఇస్తామని, ధైర్యముంటే వారిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సుధాకర్ సవాల్ చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని వెలుగులోకి తెచ్చింది కమ్యూనిస్టులేనని, బడా బాబుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడుతున్నది కూడా తామేనని స్పష్టం చేశారు.అధికారుల అత్యుత్సాహంపై విచారణ జరపాలి : భరత్ కొంతమంది పోలీస్ అధికారులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులు కొందరు పెద్దల అండతో పేదలపై అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఇళ్లను కూల్చివేస్తున్నారని భరత్ ఆగ్రహంవ్యక్తం చేశారు. అసలు ఈ కూల్చివేతలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయా లేక అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక వేళ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అధికారులే సొంత నిర్ణయాలతో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పేదలపై దాడులకు తెగబడుతున్న అధికారులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఇసుక మాఫియా అక్రమాలకు బలైన నిండు ప్రాణం

**భద్రాద్రి కొత్తగూడెం :** అంబులెన్స్కు సైతం దారి ఇవ్వకుండా లారీలను రహదారిపై అడ్డంగా నిలిపడంతో ఒక నిండు ప్రాణం పోయింది. అంబులెన్స్ కు దారి లేకపోవడంతో కుటుంసభ్యులు భుజంపై రోగిని మోసుకెళ్లిన ఘటన ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం సాంబాయిగూడెం నుండి రామానుజవరం వరకు రహదారిపై అడ్డంగా ఇసుక లారీలు నిలిపారు. అదే మార్గంలో మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో పురుగుల మందు తాగిన వంశీ(35) అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా, కనీసం అంబులెన్స్కు కూడా ఇసుక లారీలు దారి ఇవ్వలేదు. చివరకు రోగి వంశీని భుజంపై మోసుకుని వెళ్ళే సరికి ప్రాణాలు కోల్పోయాడు. ఇసుక లారీలు రోడ్డును బ్లాక్ చేయడంతోనే వంశీ మృతి చెందాడని చేస్తున్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే

**సూర్యాపేట :** పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ను స్థానిక సభ్యురాలు పద్మావతి రెడ్డి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె హెల్త్ కేకప్చేయించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూదిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కోదాడ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు.జీవి హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు , కారింగుల అంజన్ గౌడ్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సి లర్లు, కందుల కోటేశ్వరరావు , కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడ టౌన్ లో ఉన్న వివిధ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలి..

**ఆల్ ఇండియా స్టూడెంట్స్, జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...**

**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 42 కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, ఆల్ ఇండియా స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, ఈ సందర్భంగా మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నేడు ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కర్క్యులం అక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారు, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, విద్యదానం చేయాల్సినటువంటి విద్యా సంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారి వేలాది రూపాయల ఫీజులను దండుకుంటున్నారు, నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు డబ్బుల మీద ఉన్నటువంటి వ్యామోహం విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, ప్రతి విద్య సంవత్సరం విద్యార్థుల మార్కుల పాస్ పర్సంటేజ్ లో మాత్రం విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయి, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్నటువంటి ఆలోచన విద్యార్థులు భవిష్యత్తు మీద ఉంటే బాగుంటుందని, విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా అధిక ఫీజుల దోపిడికి పాల్పడుతున్నటువంటి పలు ప్రైవేట్ పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని అమ్మ వెంకటేష్, ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..

## నేటి నుండి విత్తన మేళా-రైతులకు ఆహ్వానం: వ్యవసాయ అధికారి ప్రభావతి:

**రామడుగు :** రామడుగు మండలంలోని అన్ని రైతువేదికలలో రామడుగు దేశ్రాజుపల్లి వెదిర వెలిచాల రంగసాయి పల్లి గోపాలరావు పేట వేదికలలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తేదీ 23 మంగళవారం నుండి తేదీ 30 మంగళవారం వరకు విత్తన మేళా నిర్వహించబడునని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన మేరకు 7 సన్న రకాల సాంబ మసూరి తెలంగాణ సోనా హెచ్ఎంటి సోనా జై శ్రీరామ్ కూనారం సన్నాలు సిద్ధి కేఎన్ఎం 7715 వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు.రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా రామడుగు వ్యవసాయ అధికారి ప్రభావతి రైతులను కోరారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

**ఆటో కార్మిక సంఘం సిఐటియుమండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్**

**యుద్ధ ముగిసిన ప్రజలకు ఉపశమనం కల్పించని ప్రభుత్వాలు**

**పరవాడ :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముత్యమాంబ ఆటో కార్మిక సంఘంసిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులుగనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెరుగుతున్న జీవన వ్యయం, ఇంధన ధరల భారం కారణంగా ఆటో కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ధరలు గతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ముగిసింది.అయితే తగ్గిన కూడ ఆయిల్ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించడంలో ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. ప్రజలపై పన్నుల భారం మోపడం ద్వారా ప్రభుత్వాలు భారీ ఆదాయం పొందుతున్నాయని, కానీ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా వ్యవసాయం, రవాణా, చిన్న వ్యాపారాలు, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోందన్నారు. ఆటో కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. రోజంతా కష్టపడి పనిచేసినా ఇంధన ఖర్చులు, వాహనాల నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు పెరగడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు చెల్లించలేక అనేక మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. వంటగ్యాస్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా జీవన వ్యయం మాత్రం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను తగ్గించడంతో పాటు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బీమా, పెన్షన్, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ షబాన్, కే. అప్పలనాయుడు, నరసింహమూర్తి, పైల. తాతారావు, తలారి రామకృష్ణ, పోలవరపు తాతారావు, కూండ్రపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్

- భక్తులకు అసౌకర్యం కల్గకుండా చేపట్టనున్న పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

- గూగూడులో భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న ప్రదేశాలలో కలియ తిరిగి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 23:** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోనినార్పల మండలం గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనెల 17 వ తేదీ నుండీ కుల్లాయస్వామి వారి ప్రథమ దర్శనంతో ప్రారంభమై జూన్ నెల 29 వ తేదీ చివరి దర్శనం వరకు గూగూడు బ్రహ్మోత్సవాలు జరుగునున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా మరియు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు ఈరోజు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణంతో కలిసి గూగూడు గ్రామాన్ని సందర్శించారు. పోలీసు, దేవాదాయ, రెవెన్యూ, ఆలయాల కమిటీ మరియు గ్రామ పెద్దలతో ఎస్పీ గారు సమావేశమై బ్రహ్మోత్సవాల భద్రతపై సమీక్ష చేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున గూగూడుకు తరలి వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్టుగానే భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముందుగా... గూగూడులో వెలసిన శ్రీ కుల్లాయస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలను అదనపు ఎస్పీ, డీఎస్పీ, సి.ఐ లతో కలసి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం.... ఆలయాల పరిసరాలను మరియు భక్తుల సాఫీ దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూలైన్, అగ్నిగుండం, పికెట్లు, బందోబస్తు పాయింట్లు, గ్రామంలోని రహదారులు, పార్కింగు స్థలాలను పరిశీలించారు. గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమన్నారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండీ ఏ.ఆర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బందిని ఇక్కడి విధుల్లో ఉంచుతామన్నారు. గూగూడు, పరిసర ప్రాంతాలలో ఉన్న సిసిటీవీలు అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్లు ద్వారా పరిస్థితులను సమీక్షించడంతో పాటు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు చేయడం మరియు అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా... భక్తులకు అసౌకర్యం కల్గకుండా ప్రత్యేక బృందాలు రంగంలో ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా 24/7 విధుల్లో ఉండేలా మహిళా సిబ్బందిని కేటాయించామన్నారు. పిక్ ప్యాకెటింగ్ , దొంగతనాలు, తదితర నేరాలు జరుగకుండా క్రైం పార్టీలను రంగంలోకి దింపుతామన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, శింగనమల సి.ఐ రాగిరి రామయ్య, శ్రీకాంత్ యాదవ్, ఎస్ ఐ లు సాగర్ , విజయకుమార్, దేవాదాయశాఖ అధికారులు, ఇరు దేవాలయాల కమిటీ & గ్రామ పెద్దలు, తదితరులు వెళ్లారు.

## ధర్మవరం సీఐ లకు టీడీపి నేతల అభినందనలు




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 23:** ధర్మవరం పట్టణం వన్ టౌన్ మరియు టూ టౌన్ సీఐ లుగా నూతనంగా నియమింపబడిన రెడ్డప్ప సార్ గారిని మరియు జయ నాయక్ గారు లను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు,నాగూర్ హుస్సేన్ గారు,ఫణి కుమార్ గారు,రాళ్లపల్లి షరీఫ్ గారు,

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి ఆలయంలో మాజీఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**అంకుశం న్యూస్ కాకినాడ జిల్లా జూన్ 23:** పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తుల రమణ, ఎంపీపీ కేత తులసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వల్లు వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ మిరియాల శ్రీనివాసు, గ్రామ కన్వీనర్ మేడిశెట్టి సత్తిబాబు, రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం సెక్రటరీ ఉండ్రు సత్యనారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంబత్తుల చంటి, అనసూరి దుర్గాప్రసాద్, కడిమి శ్రీనివాసులు, కేతా రాంబాబు, మట్ట వీరబాబు, మట్ట సత్యనారాయణ, కేత సత్యనారాయణ, మేడిశెట్టి రమణ, బొల్లం శీను, కలిదిండి వెంకన్న, కళ్యాణపు అప్పన్న, కడిమి కోదండ, వల్లు కోదండరాములు, మట్ట గోవిందు, కొండేపూడి సత్యనారాయణ, కేతాబుల్లి వీరన్న, కేతా వీరభద్రం, ఆచంట నారాయణమూర్తి, వలు సూర్యనారాయణ, పెద్దింశెట్టి రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు గొడుగు నాగరాజు కు అవార్డు పట్ల అభినందనలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 23:** కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీవారు మన గొడుగు నాగరాజు గారికి గౌరవడాక్టరేట్ ఇవ్వడం మా ధర్మవరానికే గర్వకారణం. అంటూ ధర్మవరం బీజేపీ పార్టీ నేతలుమరియు మిత్రబృందం అభినందనలు తెలియజేయడమైనదిఈ కార్యక్రమం లో బీజేపీ శంకర చంద్ర శేఖర్ గంగుల కుంట గోపాల్ రెడ్డి తదితరులు గొడుగు నాగరాజు కు అభినందనలు తెలిపారు.

## డా"శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 23:** బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా"శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి (బలిదాన్ దివస్) వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,బిక్కవోలు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి & బిజెపి పార్టీల BLA -2 లతో సమావేశమైన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 23:** బిక్కవోలులో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'(SIR) కార్యక్రమంలో భాగంగా బిక్కవోలు మండలం టిడిపి ం బిజెపి పార్టీల దీూూ -2 లతో సమావేశమై,దీూూ -2 విధివిధానాలు గురించి చర్చించి, బిక్కవోలు మండలం బూత్ ల వారీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) జరుగుతున్న సరళిని అడిగి తెలుసుకుని,పలు సూచనలు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) రాష్ట్ర కన్వీనర్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం టిడిపి ం బిజెపి పార్టీల దీూూ - 2 లు,బిక్కవోలు మండలం టిడిపి,బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనకడుగు,బడా బాబులకు సబ్సిడీ ఇవ్వడంలో ముందడుగు , రైతులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- ఈ నెల 30న "చలో విజయవాడ"కు రైతులు, ప్రజలు మద్దతు ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 23 :** రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడు వెనకడుగు వేస్తూ బడా బాబులకు సబ్సిడీ ఇవ్వడంలో మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగులో ఉన్నాయని,రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య తీవ్ర విమర్శలు చేశారు.మంగళవారం ఉరవకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునతో కలిసి ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం అనిశ్చితంగా ఉందని శాస్త్రవేత్తలు ,వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారన్నారు.ఇప్పటికే అరకొరగా కురిసిన వర్షాలను నమ్ముకుని రాయలసీమ ప్రాంతంలో రైతులు వేరుశనగ, కంది,పత్తి పంటలను సాగు చేశారని తెలిపారు. అయితే తరువాత వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ జనాభాలో దాదాపు 60 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. అప్పుల భారంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్య పరిష్కారానికి సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రామచంద్రయ్య ఆరోపించారు.రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వకపోవడం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడుతోందన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమైతే భవిష్యత్తులో దేశం ఆహార కొరతను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రైతులను ఆదుకోవడంలో వెనుకబడిన ప్రభుత్వాలు, బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇవ్వడంలో మాత్రం ముందుంటున్నాయని రామచంద్రయ్య విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు తక్కువ ధరలకు భూములు కేటాయిస్తోందని,కానీ పేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులపైనే దృష్టి సారించి, రాయలసీమ రైతులకు జీవనాధారమైన హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమలో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతుల జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా నాసిరకం విత్తనాలు, కల్తీ ఎరువుల అమ్మకాలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, వారికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలు అందించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ అమలులో కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించాలని పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా, గాలేరు-నగరి తదితర సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. కల్తీ విత్తనాలు, నాసిరకం ఎరువుల అమ్మకాలను అరికట్టాలి. రైతుల ఆత్మహత్యల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి. తెలంగాణ తరహాలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేయాలి. 50 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి, కనీసం 50 శాతం నిధులు కేటాయించాలి. రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రామచంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా రైతులు, కార్మికులు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గోపాల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, బండి రామకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి





**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 23:** రంగంపేట మండలం వడిశలేరు సమీపాన ఏడిబి రోడ్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి 2:30 గంటలకు జరిగిందని అనపర్తి సిఐ సుమంత్ తెలిపారు. సామర్లకోట మండలం కు చెందిన రోజు వారి కూలీలు పదిమంది ఉమ్మడి గుంటూరు సమీపంలోని కొల్లూరులో కూలీ పనులు పూర్తి చేసుకుని టాటా ఏస్ (ఏపీ 39 విబి 8808) వాహనంలో తిరిగి వస్తుండగా ఏడిపి రోడ్లో ఈ సంఘటన జరిగినట్లు సీఐ సుమంత్ తెలిపారు. అతివేగం,అజాగ్రత్తగా వాహనం నడపడం వలన వాహనం తిరగబడి ఏడీబీ రోడ్డుపై బోల్తా పడిందని సిఐ వివరించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరో ఏడుగురు గాయపడ్డారని మృతి చెందిన వారిలో మసకపల్లి బాలు (21) మసకపల్లి, సామర్లకోటకు చెందిన మురమళ్ళ రాజకుమార్ (25), తాతపూడి రాజేష్ (22) ఉన్నారని ఆయన చెప్పారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పెద్దాపురం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ముగ్గురు మృతదేహాలను పంచనామా, పోస్టుమార్టం నిమిత్తం అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని సిఐ సుమంత్ తెలిపారు.

## సచివాలయాల్లో హై సెక్యూరిటీ పేపర్లకు కరువు




**.పోరుమామిళ్ల, జూన్ 23(అంకుశం పత్రిక):** పట్టణంలోని అన్ని సచివాలయాల్లో (స్వర్ణ గ్రామాలు) హై సెక్యూరిటీ పేపర్లకు కరువొచ్చింది. ఈమధ్య కాలంలో అన్ని గ్రామ, వార్డు సచివాలయాలు కళావిహీనంగా మారిపోయాయాని, సచివాలయాల వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోతోందని ఇప్పటికే ప్రజలు అనేక రకాలుగా ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలు ఏమి మాట్లాడుకుంటే మాకు పోయేదేముందిలే అన్న ధోరణిలో ఆ శాఖ అధికారులు కూడా ఉన్నట్లు అనిపిస్తోంది. పోరుమామిళ్ల పట్టణంలోని స్వర్ణ గ్రామం -1 లో హై సెక్యూరిటీ పేపర్లు లేక సిబ్బంది ఎటువంటి ఇన్కమ్, క్యాస్ట్, 1బి సర్టిఫికెట్లతో పాటు ఇతర ఎటువంటి సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రింటింగ్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు నిలదీయడంతో మేమేంచేయాలి మాకు నెలకు 50 పేపర్లు ఇస్తున్నారు, పట్టణ స్థాయిలో వున్న సచివాలయాలకు 50 పేపర్లు ఏమూలకు రావడం లేదని, ఈసమస్య తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని సిబ్బంది వాపోతున్నారు. సమస్యను ఎంపీడీఓ ఉపేంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోగా శనివారం లోగా పేపర్లను సచివాలయాకు చేరవేస్తామని, భవిష్యత్తులో సమస్య రిపీట్ కాకుండా చూస్తామని చెబుతున్నారు. సచివాలయాల పేరు మార్పు కూడా ఈసమస్యకు కారణమని ఎంపీడీఓ చెబుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళినపుడు మాత్రం ఇలాగే చెబుతారని, పరిష్కరించే లోపల జరగాల్సిన నష్టం జరిగి పోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చేనేత కుల వృత్తుల వారికి సరికొత్త ప్రణాళిక సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 23:** మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన సహకార ఆర్థిక సంస్థ కార్యాలయం (బీసీ కార్పొరేషన్ స్టేట్ ఆఫీస్ )లో జి.ఎం.భీమ శంకర్ రావు అధ్యక్షతన చేనేత కుల వృత్తుల వారికి ప్రభుత్వం ఆదరణ 3.0 పథకం ద్వారా ఎటువంటి అధునాతన పరికరాలను,పనిముట్లను అందించాలనే విషయమై చేనేత కార్మిక సంఘాల నాయకులు ,ఈ చేనేత రంగంలో పనిచేసే అనుభవజ్ఞులైన కార్మికులు తోను ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ జిల్లాల ఫెడరేషన్ల నాయకులు ,బిసి కార్పొరేషన్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నుండి ఏపీ ప్రగతిశీల చేనేత కార్మిక సంఘం నాయకులు పోలా లక్ష్మీనారాయణ ,చిప్పల మార్కండేయులు పాల్గొని చేనేతలకు పవర్లూమ్స్ నుండి పోటీని తట్టుకొని నిలబడడానికి అధునాతనమైన ఎలక్ట్రానిక్ చిప్ జా కార్డులను , జాకార్డ్ లిఫ్టింగ్ మోటార్లను,అని మిషన్ యంత్రాలను ,బోట్లు చుట్టే యంత్రాలను, పట్టు వైడింగ్ మిషన్లను , ఇంకా తదితర అధునాతనమైన పరికరాలను పనిముట్లను అందించాలని సమావేశంలో బీసీ కార్పొరేషన్ జిఎం గారికి వివరించడం జరిగింది . ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఉద్యోగి వెంకటేష్ గారు పాల్గొన్నారు .

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం







**– : సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి**

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 23 :** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు -- అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, చీజూ=ణ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. విద్యాసంస్థల్లో వారానికొకసారి అవగాహన కార్యక్రమాలు డిఈఓ, ఆర్ఐఓ, ఆర్జెడిలు పాఠశాలలు మరియు కళాశాలల్లో డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలపై అనుమానాస్పద సమాచారం సమాచారం లభిస్తే వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలన్నారు. ఈగల్ క్లబ్స్ సమాచారాన్ని పోలీసులతో పంచుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈగల్ క్లబ్స్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తక్షణమే పోలీసు శాఖకు అందించాలన్నారు. గుట్కా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పాఠశాలల సమీపంలో గుట్కా, గంజాయి మరియు ఇతర నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై సమాచారం సేకరించి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. డీ-అడిక్షన్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది మరియు వైద్య అధికారుల నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ (చీవీదీూ) నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసు, విద్య, వైద్య మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యం కావాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పట్టిన చర్యల వివరాలతో తదుపరి సమావేశానికి యాక్షన్ టెకన్ రిపోర్టు (Action Taken Report. ATR) సమర్పించాలని సంబంధిత శాఖలకు సూచించారు. విశ్వవిద్యాలయాల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఎస్.కె.యూనివర్సిటీ (SKU) మరియు జేఎన్టీయూ అనంతపురం (JNTUA) లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి, క్లబ్ సభ్యుల వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఎస్.కె.యూనివర్సిటీ, జేఎన్టీయూ విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

– జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ పోలీసు శాఖ మరియు ఈగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు, సెమినార్లు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలకు సూచించాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల నిర్వహణకు మద్దతు పోలీసు శాఖ అధికారులు, ఈగల్ సెల్ సిబ్బంది విద్యాసంస్థలకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో అవసరమైన వేదిక, విద్యార్థుల సమీకరణ మరియు ఇతర ఏర్పాట్లలో యాజమాన్యాలు సహకరించాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం విద్యాసంస్థలు, పోలీసు శాఖ, ఈగల్ సెల్ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంచి, డ్రగ్-ఫ్రీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

– ఈ సమావేశంలో క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్బి) సిఐ వలిభాష, డిటిసి వీర్రాజు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డివిఈఓ గురువయ్య శెట్టి, డిప్యూటీ డిఈవో లక్ష్మన్న, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఏపిఎస్ఆర్టిసి డిఎం శ్రీకాంత్, ఈగల్ సెల్ అధికారి హనుమంతు, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధి చేద్దాం అధిక ఆదాయాన్ని పొందుదాం కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త శిరీష,ఏడీఏ.ఎస్. సత్యనారాయణ



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 23 :** విత్తన శుద్ధి చేపట్టి ప్రతి రైతు కూడా అధిక దిగుబడి సాధించి ఆదాయాన్ని పొందాలని కళ్యాణదుర్గం కె వి కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శిరీష, ఉరవకొండ డివిజన్ ఏ డి ఏ ఎస్.సత్యనారాయణ రైతులకు సూచించారు.మంగళవారం ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమంకు సంబంధించి రైతులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం వారిచే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరోగ్యకరమైన నేల,సమతుల్య ఎరువుల వినియోగం, అధిక దిగుబడులు,రైతుల శ్రేయస్సు అనే అంశాలపై ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులలో వ్యవసాయ సాగు విధివిధానాలపై సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కత్తి పంటను ఆశించే దొడ్డు తెగులు గురించి వివరిస్తూ వాటిని నివారణకు చేపట్టాల్సిన సూచనలు,సలహాలు ఇచ్చారు. ఉద్యాన పంటలు వలన రైతులకు లభించే ప్రయోజనాలు వివరించారు.పొలంలో నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రతి సంవత్సరం సాగు చేసిన పంటలనే కాకుండా పంట మార్పిడి విధానాలను రైతులు పాటించడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఎరువులు యొక్క ప్రాముఖ్యతను వాటి వినియోగాన్ని వివరిస్తూ భూమి యొక్క సారవంతాన్ని బట్టి వినియోగించుకోవాలన్నారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానంలో యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఏపీ ఏఐఎంఎస్ యాప్ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం విధానాలపై అవగాహన కల్పించారు. కచ్చితంగా ప్రతి రైతు కూడా భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన, లాభదాయకమైన పంటలు సాగు చేసుకోవాలన్నారు.రైతులకు అదనంగా వచ్చే ఆదాయం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో రామకృష్ణ,టెక్నికల్ ఏవో భరత్ ,ఆత్మ ఏటీఎం కిన్నెర,ఎంపీఈఓ.రామ్మూర్తి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

**--జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అంకుశంక్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 23:** జిల్లాలో పీర్ల పండుగ/మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపు కోవాలని... గొడవలు, అల్లర్లకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. హిందూ-ముస్లింల ఐక్యతకు మారుపేరైన మొహరం/పీర్ల పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఎవరైనా పీర్ల పండుగ, మొహరం వేడుకల్లో గొడవలకు దిగి చట్టాన్ని చేతిలో తీసుకోవాలనుకుంటే అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు నమోదు తోపాటు రౌడీషీట్లు ఓపెన్ చేస్తామన్నారు. పీర్ల ఊరేగింపులో గాని... పీర్ల గుండం వద్ద అలావ్ తొక్కే విషయంలో గాని ఘర్షణలకు, గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలు ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలి తప్ప గొడవలు అల్లర్ల నడుమ కాదన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బృందాలచే నిఘా...

– రంగంలోకి మొబైల్ పార్టీలు... డ్రోన్లతో నిఘా

మొహరం/పీర్ల పండుగలు జరిగే సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బృందాలుచే నిఘా పెట్టారు. ముఖ్యంగా... డ్రోన్ల ద్వారా నిఘా వేశారు. సుశిక్షితులైన స్పెషల్ పార్టీ మరియు ఏ ఆర్ సిబ్బందితో మొబైల్ పార్టీలు ఏర్పాటు చేసి రంగంలోకి దింపారు. మొహరం వేడుకలు పూర్తయ్యే వరకు ఈ బృందాలు ఆయా సమస్యాత్మక మరియు ఫ్యాక్షన్ గ్రామాల్లో గస్తీలు చేపట్టనున్నాయి. పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే పీర్ల ఊరేగింపులు, అలావ్ తొక్కే గుంపులపై ఈ బృందాలు ప్రత్యేక కన్నేసి ఉంటాయి. ప్రత్యేక వాహనాలు కలిగి ఉండి ఈ సిబ్బంది మొబైల్ పార్టీలుగా ఆయా గ్రామాల్లో సంచరిస్తారు. వజ్ర, వాటర్ క్యానెన్ , తదితర వాహనాలు కూడా ఉపయోగించనున్నారు.ఐ సమస్యాత్మక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పరిస్థితులను అదుపులో ఉంచడమే ఈ బృందాల ప్రధాన విధి.

## ఇరిగేషన్ ట్యాంకుల భూసేకరణ పనులపై కలెక్టర్ సమీక్ష



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 23:** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు నీటిని అందించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, సర్వే పనులను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ ప్రాజెక్టు పురోగతిపై ఆయన ఉన్నతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు హంద్రీ-నీవా సుజల స్రవంతి (ఎచీూా) ప్రధాన కాలువ నుండి నీటిని తరలించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం. భౌగోళిక పరిస్థితులను బట్టి గ్రావిటీ (గురుత్వాకర్షణ) మరియు లిఫ్ట్ (ఎత్తిపోతల) పద్ధతుల ద్వారా ఈ చెరువులకు నీటిని అందిస్తారు. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), ఎచీూా అధికారులు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు మరియు రెవెన్యూ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పెండింగ్‌లో ఉన్న సర్వే మరియు పెగ్ మార్కింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా, దానికి అవసరమైన ఎస్.డి (ూణ) రికార్డులను, ఇతర భూగణన పత్రాలను వెంటనే సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## టీడీపి ఆధ్వర్యంలో 32 వార్డులో ఓటర్ అవగాహనా కార్యక్రమం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 23:** ధర్మవరం 32 వార్డులో నియోజకవర్గం టీడీపి ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ ఆదేశాలు మేరకు వార్డు ఇంచార్జి తలారి రమేష్ వంట రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ఓటర్ అవగాహనా కల్పించారు. ఓటు హక్కు ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు టీడీపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం



**అంకుశం న్యూస్,కదిరి ,జూన్:23:** భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ “బలిదాన్ దివాస్” కార్యక్రమాన్ని కదిరి పట్టణంలో గజ్జల రెడ్డిపల్లి,నిజాంవలి కాలనీ,పొట్టి కొట్టాల, పట్టుగూళ్ల పరిశ్రమ, కుట్టగుల్ల,పార్థసారధి కాలనీ,వివిధ శక్తి కేంద్ర లలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ సామల కేశవరెడ్డి,కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమీవుల్లా,జిల్లా బీజేవైయం ఉపాధ్యక్షుడు తలుపుల తిమ్మరాజు,మాజీ జిల్లా కార్యదర్శి అశోక్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి,పద్మ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి మినీష్,పట్టణ బీసీ మోర్చా అధ్యక్షుడు జయరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి బుడగల హరీష్ మరియు పవన్, సురేష్,నరేష్,శంకర, రమణ,బూత్ కమిటీల అధ్యక్షులు శక్తి కేంద్ర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి కదిరి తహసీల్దార్‌కు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం వినతి




**అంకుశం న్యూస్,కదిరి,జూన్ :23:**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా కదిరి డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించినట్లు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రాంజీ స్కీం విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి కూలీలకు చట్టబద్ధంగా కల్పించాల్సిన అన్ని హక్కులు,సౌకర్యాలు అమలు చేయాలని కోరారు.ఉపాధి పనుల వద్ద తాగునీరు,నీడ, ప్రథమ చికిత్స మందులు,మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతి జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీకి ప్రమాద బీమా (ఇన్సూరెన్స్) సౌకర్యం కల్పించాలని, పనిలో ప్రమాదాలు జరిగి మరణించిన లేదా వికలాంగులైన కార్మికులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కూలీలకు సంవత్సరానికి తగినన్ని పనిదినాలు కల్పించాలని,వేతనాలను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఇలియాకత్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆదినారాయణ, వెంకటనారాయణ, భాస్కర్,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయు నేతలు




**అంకుశం న్యూస్ మడకశిర జూన్.23:** ఆర్టీసీ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ,ధర్నా కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు.నిరసనలో ఈ యు(ఎంప్లాయిస్ యూనియన్) డిపో కార్యదర్శి రంగనాథ్ మాట్లా డుతూ ఆర్టీసీ సంస్థ వారే ప్రధానమంత్రి ఎలక్ట్రానిక్ బస్సులను ఆర్టీసీ ఉద్యోగు ల ద్వారా నడపాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ నే విద్యు త్ బస్సులను కొనుగోలు చేసే విధంగా చర్యలను చేపట్టాలనితెలిపారు .డిపోఅనుగుణంగా 4000 బస్సు లను కొనుగో లు చేయాలని పేర్కొన్నారు.దీంతో పాటు ఆర్టీసీ నందు ఉద్యోగ నియ మకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో జేఏసీ నాయకులు నేషనల్ మజ్దూర్ యూని యన్ డిపో అధ్యక్షులు ముద్దప్ప, గోపాల్, రవి , వీక్ మూర్తి, రాము, రామకృ ష్ణ రెడ్డి, శ్రీనివాసులు,రాము, బాషా తదితరులు పాల్గొ న్నారు.

## ముస్లిం మత పెద్దలతో సమావేశమైన అటవీ శాఖ అధికారులు



**అంకుశం న్యూస్,కదిరి నియోజకవర్గం, తలుపుల,జూన్:23:**మొహర్రం పండుగ సందర్భంగా తలుపుల ఎగువ పేట లో అటవీ శాఖ,తలుపుల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరసింహమూర్తి,కుర్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్రవంతి,ముస్లిం మత పెద్దలతో సమావేశమై, వారికి మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ,అగ్నిగుండాలను మండించడానికి, పచ్చని చెట్లను నరకకుండా,కేవలం ఎండి పోయిన చెట్లు, గాలి కి పడిపోయిన చెట్లను మాత్రమే వినియోగించాలని,సంప్రదాయాన్ని పాటిస్తూనే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ముస్లిం పెద్దలకు సూచించారు.